క్లుప్తంగా

కరెంట్ కోతలు నివారించాలి

మొగుళ్లపల్లి: యాసంగిలో విద్యుత్ కోతలను నివారించి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను అందించి పంటలకు నష్టం జరగకుండా చూడాలని సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కరెంట్ కోతలతో రైతులు గోస పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంట్ కష్టాలు ప్రారంభమయ్యాయని ఆరోపించాడు.

సన్మానం

చిట్యాల: కాంగ్రెస్ మహిళ సభ్యత్వ నమోదులో జిల్లాలో అత్యధికంగా నమోదు చేసిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, పార్టీ మహిళ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవిని ఏఐసీసీ అధ్యక్షురాలు అలకాలాంబ, పార్టీ రాష్ట్ర మహిళ ఇన్‌చార్జ్ కమలాక్షి, మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు అభినందించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నారీ న్యాయ సమ్మేళనం కార్యక్రమంలో ఆమెను సన్మానించారు.

చేతి పంపును రిపేరు చేయించాలి

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామంలో భూమిలో కూరుకుపోయిన చేతి పంపును రిపేరు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఆ గ్రామానికి చెందిన కోటరాజు, గుండం సమ్మయ్యలు అధికారులను కోరుతున్నారు. వేసవి కాలం ప్రారంభమైందని మిషన్‌భగీరథ నీటి మీదనే గ్రామస్తులమంతా ఆధారపడి ఉన్నామన్నారు. మిషన్‌భగీరథ నీరు సరిపోక పోయిన, ఏలాంటి సమస్య వచ్చిన నీటి సమస్య లేకుండా ఉండేందుకు అధికారులు చేతి పంపును రిపేరు చేయించాలన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

మల్హర్: ఎరువులను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి శ్రీజ డీలర్లను హెచ్చరించారు. మంగళవారం మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో ఎరువులు, పురుగు మందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు, పురుగు మందులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని తెలిపారు. రైతులకు ఈ-పాస్ ద్వారానే ఎరువులను విక్రయించాలని సూచించారు. పురుగు మందు తీసుకుంటేనే డీలర్లు యూరియాను విక్రయిస్తున్నారని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. రైతులకు రసీదు లేకుండా విక్రయాలు చేపట్టవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పృధ్వీ, శిరీష, అనూష, మండల డీలర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్‌కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఇంటి నంబర్లు కేటాయించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు సంవత్సరాలుగా కాలనీవాసులు ఇంటి నంబర్ల కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. భగత్‌సింగ్ కాలనీలో ఇళ్లు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని, తాగు నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్యాతరాజు సతీష్, సుధాకర్‌రెడ్డి, జోసెఫ్, సింహాద్రి, తిరుపతి, లావణ్యలు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

రేగొండ: మండలంలోని పొనగండ్ల గ్రామానికి చెందిన మొగుల్ల రాజేష్, మెగుల్ల రంజిత్, మొగుల్ల స్వరూపపై అదే గ్రామానికి చెందిన మొగుల్ల రాములు, మొగుల్ల సతీష్ మంగళవారం భూమి వద్ద జరిగిన గొడవ విషయంలో దాడి చేశారు. ఈ మేరకు బాధితుడు మొగుల్ల రాజేష్ ఫిర్యాదు మేరకు వారి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

ఒకరిపై..

మొగుళ్లపల్లి: వ్యక్తిని నమ్మించి అతడి బ్యాంకు ఖాతా నుంచి రూ.22 వేల నగదును బదిలీ చేయించుకుని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బొరగాల అశోక్ మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొర్కిశాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దానవేని రాములు అదే గ్రామానికి చెందిన బోయిని రాజయ్య అనే రైతును నమ్మించి పంట రుణం ఇప్పిస్తానని బ్యాంకుకు తీసుకెళ్లాడు. అతడిని నమ్మిన నిరక్షరాస్యుడైన రైతు బ్యాంకు కాగితాలపై సంతకాలు పెట్టాడు. అదే అదనుగ భావించిన రాములు పంట రుణం ఇప్పించి అందులో రైతుకు తెలియకుండా రూ.22 వేలు అతడి ఖాతాలోకి బదిలీ చేసుకుని మోసం చేశాడు. ఈ మోసాన్ని గమనించిన రైతు కుమారుడు బ్యాంకుకు వెళ్లి విచారణ చేయగా అసలు విషయం బయటపడింది. దీంతో సదరు రైతు నిందితుడు దానవేని రాములుపై కేసు పట్టగా విచారణ చేపట్టిన పోలీసులు విషయాన్ని నిర్ధారించి నిదితుడిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక క్వారీలతో ప్రమాదం


గోదావరిలో నిర్మించిన రోడ్డు


ఇసుక డంప్‌లు

- కిలోమీటర్ల మేర గోదావరిలో రోడ్ల నిర్మాణాలు
- ఏటూరునాగారం గ్రామం వైపు ముంపునకు గురయ్యే అవకాశం
- భయాందోళనలో రైతులు, గ్రామస్తులు

ఏటూరునాగారం: మండల కేంద్రానికి ఆనుకోని ప్రవహిస్తున్న జంపన్నవాగు, గోదావరి ఒడ్డు వెంట ఇసుక క్వారీలను ఏర్పాటు చేయడం వల్ల గ్రామానికి ప్రమాదం పొంచి ఉందని స్థానిక ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. గోదావరి, జంపన్న వాగులో ఉన్న పట్టా ల్యాండ్‌లో గతంలో వరదల వల్ల ఇసుక మేటలు వేసింది. అయితే ఈ మేటలను తొలగించేందుకు రైతుల ద్వారా కాంట్రాక్టర్ ప్రభుత్వం నుంచి అనుమతులు తెచ్చుకున్నారు. కానీ ఇసుక తీయడం వల్ల గ్రామం వైపు మళ్లీ ముంపు జరిగే అవకాశం ఉందని స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గోదావరి నదిలో కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణాలు చేపట్టారు. గోదావరి ఇసుక, జంపన్నవాగు ఇసుకను తోడేందుకు కావాల్సిన మిషనరీలను కాంట్రాక్టర్లు అందుబాటులో పెట్టారు. గోదావరి వైపు ఉన్న పట్టాల్యాండ్‌లో ఇసుక విక్రయాల జరిపేందుకు ఆన్‌లైన్‌లో స్టాక్ ఏర్పాటు చేయలేదు. కానీ కాంట్రాక్టర్ మిషనరీతో ఇసుకను డంపుగా నిల్వ చేసుకున్నాడు. ఆన్‌లైన్‌లో స్టాక్ నిల్వలు పెట్టిన తర్వాతనే క్వారీలో మిషనరీలను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. కానీ కాంట్రాక్టర్ ముందస్తుగా ఇసుకను డంప్‌గా చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదేకాకుండా గోదావరిలో ఇసుక తీయడం వల్ల వరద నీరు కరకట్టవైపు ప్రవహించే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి గ్రామానికి ముంపులేకుండా చేయాలని కోరుతున్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ


మంగపేట: స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

మంగపేట: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని హెచ్‌ఎం , ఎంఈఓ పాదెం మేనక ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను భోదించారు. హెచ్‌ఎంగా అక్షర, డీఈఓగా అరవింద్, ఆర్‌జేడీగా ఎస్‌కె సమీర్‌రాజా, ఎమ్మెల్యేగా ఎస్‌కే రషీద్, మినిస్టర్‌గా నాజరీన్, కలెక్టర్‌గా కావ్య, తహసీల్దార్‌గా గాడి చరణ్‌కుమార్, అటెండర్లుగా ప్రశాంత్, అబ్దుల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి మల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, మంగపేట ఎంపీపీఎస్ ఉపాధ్యాయురాలు అంజువా న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

ఏటూరునాగారం: మండలం పరిధిలోని ఎంపీపీఎస్ ఏటూరునాగారం నార్త్ పాఠశాలలో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. డీఈఓగా నాగ శ్రావణ్, ఎంఈఓగా అక్షయ్ కుమార్, హెచ్‌ఎంగా మధుప్రియ, పీఈటీగా సాయి చరణ్ వ్యవహరించగా, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, ఉపాధ్యాయులు రమాదేవి, రాంబాబు , సారంగపాణి, వరలక్ష్మీ, బిక్షపతి పాల్గొన్నారు.


ఏటూరునాగారంలో..

ఉపాధ్యాయులకు బదిలీలు సహజం

- ఇన్‌చార్జ్ ఎంఈఓ రేగ కేశవరావు

ఎస్‌ఎస్‌తాడ్వాయి: ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని ఇన్‌చార్జ్ ఎంఈఓ రేగ కేశవరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఇందిరానగర్ ఎంపీపీఎస్ పాఠశాల హెచ్‌ఎం ఆగబోయిన లక్ష్మయ్య బదిలీ కాగా హెచ్‌ఎం సోలం కృష్ణయ్య ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. అలాగే ఇటీవల నూతనంగా ఉద్యోగంలో చేరిన రాజ్‌కుమార్‌తోపాటు ఇన్‌చార్జ్ ఎంఈఓగా బాధ్యతలను స్వీకరించిన రేగ కేశవరావును కూడా సన్మానించారు. అనంతరం ఇన్‌చార్జ్ ఎంఈఓ మాట్లాడుతూ.. ఎక్కడ పని చేసిన ఉపాధ్యాయులు మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం పోరిక శంకర్, ఉపాధ్యాయులు రేణుక, కవిత, వనిత, పద్మజ, మాధవి తదితరులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

రేగొండ: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీఓ రవి మంగళవారం పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేయవలసిన వసతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెవెన్యూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రేగొండలో 37 మంది, కొత్తపల్లిగోరిలో 25 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు శ్వేత, వీరభద్రం, రెవెన్యూ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ రవి

గుర్తింపు కార్డులు జారీ చేయాలి

మల్హర్: తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఉద్యమకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడతనపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమకారుల హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ.. మండల కేంద్రం తాడిచర్లలో పోస్టల్ కార్యాలయం ద్వారా మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు యాదండ్ల గట్టయ్య ఆధ్వర్యంలో నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులను పోస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడాతూ.. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ.10 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలోజు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షుడు బూడిద సతీశ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ చాంద్ పాషా, నాయకులు సారయ్య, బడితెల వెంకటస్వామి, కోట చంద్రమౌళి గౌడ్, అవిర్నేని పురుషోత్తం రావు, ఆకుల సదానందం, గట్టయ్య, జునగరి పద్మ, ముద్దుల విజయ, కుర్రి లక్ష్మి పాల్గొన్నారు.


పోస్టుకార్డులను పోస్టు చేస్తున్న నాయకులు

చర్య తీసుకోవాలని వినతి

మల్హర్: రేషన్ బియ్యం అక్రమ రవాణాపై చర్య తీసుకోవాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఏఓకు యూవైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ వినతిపత్రం సమర్పించాడు. ఈ సందర్భంగా బాపు మాట్లాడుతూ.. జిల్లాలో కొంతకాలంగా రేషన్ బియ్యాన్ని దళారులు, రైస్ మిల్లర్లు పక్కదారి పట్టిస్తున్నారన్నారు. రైస్ మిల్లర్లు రేషన్ బియ్యం రవాణా ద్వారా ప్రతి నెల కోట్ల రూపాయల దందా కొనసాగుతుందని తెలిపారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో రేషన్ డీలర్లు లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా దళారులకు రేషన్ బియ్యం అమ్ముకుంటున్నారని ఆరోపించారు.

ఉచిత వైద్యశిబిరం

ములుగు రూరల్: మండలంలోని భూపాల్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని కేవీపీఎస్ మండల కార్యదర్శి జన్ను రవి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో స్రవంతి ఆస్పత్రి సహకారంతో మంగళవారం నిర్వహించారు. శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. వైద్య శిబిరానికి సహకరించిన వైద్యులకు రవి కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుద్ధ్య పనులు


చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

వాజేడు: మండల కేంద్రంలో మంగళవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పారిశుద్ధ్య పనులను చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మండల కేంద్రంలోని పలు వీధుల్లో చెత్త, చెదారాన్ని తొలగించడంతో పాటు వీధుల వెంట ఉన్న ఎండిన చెట్లను తీసి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు.

ఆర్థిక సాయం


నగదు అందజేస్తున్న వర్తక సంఘం సభ్యులు

గోవిందరావుపేట: మండలంలోని పస్రా గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై బొల్ల అశోక్ కిరాణం షాపు దగ్ధమైంది. దీంతో బాధిత కుటుంబానికి పస్రా వర్తక సంఘం అధ్యక్షుడు బుర్ర నరేందర్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు అందరూ కలిసి మంగళవారం రూ.96 వేలమూడు వందలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పస్రా వర్తక సంఘం సభ్యులు శ్రీనాథ్ కర్నాకర్ రెడ్డి, అటుచర్ల రాజమల్లు, రాజేందర్ రెడ్డి, తిప్పని నరసింహ చారి, మునీర్ బాషా, నాగరాజు, బచ్చు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ


పరామర్శిస్తున్న జంపన్న

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన సదీప్ గడ్డి మందు తాగడంతో వైద్యం నిమిత్తం ములుగు ఏరియా వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జంపన్న వైద్య శాలకు వెళ్లి సందీప్‌ను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలిపారు. ఆయన వెంట కావిరి అంజన్ రావు, రాజు తదితరులు ఉన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దూదిపాల రాజీరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మంగళవారం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట నాయకులు అప్పం కిషన్, మేరుగు సంపత్, కర్రె పులేందర్‌రెడ్డి, నల్లా రాజిరెడ్డి, దూదిపాల బుచ్చిరెడ్డి ఉన్నారు.

కొనసాగుతున్న వాలీబాల్ పోటీలు



వాజేడు: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలు మండల కేంద్రంలో మంగళవారం కొనసాగాయి. వాజేడు, వెంకటాపురం(కె), కన్నాయిగూడెం, ఏటూరునాగారం మండలాల నుంచి మొత్తం 40 టీములు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. నేడు(బుధవారం) పోటీలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

బిల్ట్ కార్మికులకు అన్యాయం

- ఏఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు విజయేంద్రప్రసాద్

మంగపేట: దశాబ్దాల కాలంగా ఫ్యాక్టరీని నమ్ముకుని పనిచేసిన బిల్ట్ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని కార్మికులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేంత వరకు కార్మికుల పక్షాన నిలబడుతామని ఏఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు గుర్రం విజయేంద్రప్రసాద్, ఏఐకేఎంకేఎస్ నాయకుడు రెండెడ్ల మోహన్ రెడ్డి అన్నారు. కమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బిల్ట్ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు కార్మికులు వారికి జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులను మోసగిస్తు ఈ ప్రాంత ప్రజలకు తెలియకుండానే బిల్టు యజమాన్యం కార్మాగారాన్ని మరొకరికి అప్పగించేందుకు పూనుకుంటున్నారన్నారు. దీని కారణంగా బిల్ట్‌లో పనిచేసిన కార్మికులకు రావల్సిన వేతనాలు, పరిహారం ఇవ్వకుండా గ్రాడ్యువిటీ చెల్లించకుండా శ్రమను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రేయాన్స్ ఫ్యాక్టరీకి అండగా ఉంటున్నది ప్రభుత్వమే అన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన మంత్రి సీతక్క, ఎంపీ పోరిక బలరాంనాయక్ కార్మికులకు రావలసిన బకాయిలను చెల్లించి పని కల్పించే విధంగా సహకరించాలన్నారు. ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేష్, తెలంగాణ రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి పల్లెబోయిన స్వామి, 200 మంది బిల్టు కార్మికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏఐఎఫ్‌టీయూ నాయకులు

ఆలయానికి చేరుకున్న పాలపొరక


పాలపొరక కోసం వెళ్లిన భక్తులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పచ్చని పందిరి పూజ కార్యక్రమాన్ని అర్చకులు రాజ్‌కుమార్ నిర్వహించారు. అడవి నుంచి పాలపొరకను తీసుకొచ్చి పందిరిపై అలంకరించారు. మేళ తాళాలతో భక్తులు పెద్ద ఎత్తున ఎడ్లబండిలో పాలపొరక ఆలయానికి చేరుకోవడంతో కల్యాణ పనులను అర్చకులు ప్రారంభించారు. రాత్రి 9 గంటలకు ఎదురుకోళ్ల కార్యక్రమాన్ని అర్చకులు రాజ్ కుమార్, సిద్ధాంతిశర్మ, ఆలయ చైర్మన్ మడుగూరి ప్రసాద్, డైరెక్టర్లతో కలిసి నిర్వహించారు. అనంతరం ఆలయానికి విద్యుత్ దీపాలను అలంకరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తిరుపతి, కిరణ్, రాంలాల్, రాధిక, కొమురయ్య పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని మహిళా ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి స్నేహారెడ్డి మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా 86 మందికి వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. పలువురి వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షల కోసం ములుగు ఏరియా వైద్యశాలకు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది యాకలక్ష్మి, తదితరులు ఉన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి, సిబ్బంది

సరోత్తంరెడ్డిని గెలిపించాలి


ములుగు రూరల్: ప్రచారం చేస్తున్న నాయకులు


ఏటూరునాగారంలో..

- బీజేపీ మండల అధ్యక్షుడు నాగరాజు

ములుగు రూరల్: వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడేతత్వం కలిగిన సరోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దొంతి రవిరెడ్డి, సురేష్, జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీచర్లకు అండగా ప్రధాని మోదీ

ఏటూరునాగారం: టీచర్లకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అండగా ఉంటారని బీజేపీ మండల అధ్యక్షుడు చక్రవర్తి అన్నారు. మంగళవారం మండలంలోని పాఠశాలల్లోని టీచర్ల వద్దకు వెళ్లి బీజేపీ బలపర్చిన సరోత్తంరెడ్డిని గెలిపించాలని వేడుకున్నారు. జనార్ధన్, సంపత్, అజిత్, రాజు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళ అప్పగింత

కాటారం/మల్హర్/భూపాలపల్లి రూరల్: మతిస్థిమితం కోల్పోయి రోడ్లపై తిరుగుతున్న మహిళను సఖి కేంద్రం నిర్వాహకులు చేరదీసి మంగళవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ గాయత్రి తెలిపిన వివరాల ప్రకారం.. మల్హర్ మండలం కొండంపేట గ్రామ పరిధిలో మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నట్లు సమాచారం అందినట్లు పేర్కొన్నారు. సఖి కేంద్రం సిబ్బందితో పాటు ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ కల్యాణి సంఘటనా స్థలానికి చేరుకొని మహిళను చేరదీసి భూపాలపల్లిలోని సఖి కేంద్రంకు తరలించినట్లు తెలిపారు. బాధిత మహిళకు సఖి సిబ్బంది స్నానం చేయించి కొత్త దుస్తులు ఇచ్చి భోజనం పెట్టించినట్లు పేర్కొన్నారు. మహిళను వివరాలు కనుక్కోగా కాటారం మండల కేంద్రానికి చెందిన పులి సంధ్య అని తెలపడంతో ఎస్సై అభినవ్ సహకారంతో తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించినట్లు వివరించారు. సంధ్యను ఒంటరిగా వదిలి వేయకుంగా మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రిలో చూపించాలని సఖి కేంద్రం ద్వారా సహకారం అందిస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేస్ వర్కర్ సరిత, మల్టీపర్పస్ వర్కర్స్ ఎం.సుమలత, ఎస్.సుమలత, సెక్యూరిటీ తిరుపతి పాల్గొన్నారు.


కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న సఖి కేంద్రం నిర్వాహకులు